క్లుప్తంగా

తిరునాళ్లకు అందరూ రండి

ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



నరసరావుపేట రూరల్: ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు నిర్వహించే ఇస్సప్పాలెం శ్రీ మహంకాళి అమ్మవారి 49వ తిరునాళ్లను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యాలయంలో తిరునాళ్ల ఆహ్వాన పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ సుమారు రూ.6 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. మొదటి దశ పనులను సంవత్సరం కాలంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్టు చెప్పారు. ఆలయ నిర్మాణంలో దాతలు సహకరించాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొత్త సాంబశివరావు, ఈవో టి.సుధాకరరెడ్డి, కమిటీ సభ్యులు కాకుమాను వెంకటబదరీనారాయణ, బూసా సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆలపాటి ప్రసాదరావు, దరువూరి రజని, నంద్యాల మాధవీదేవిలు పాల్గొన్నారు.

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివాలయం

యడ్లపాడు: గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం సచివాలయ వ్యవస్థతో ప్రజలకు చేరువ చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని పార్టీ మండల అధ్యక్షుడు ఘంటా శంకర్ తెలిపారు. మండలంలోని జాలాది గ్రామంలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ భవనాలను శుక్రవారం రాత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కూరకుల బాబు, ఎంపీటీసీ సభ్యులు రత్నకుమారి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం శిలాఫలాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. గ్రామ సచివాలయం భవనం రూ.43.60 లక్షలు, ఆర్‌బీకే రూ.23.94 లక్షలు, హెల్త్‌క్లినిక్ భవనం రూ.20.80 లక్షలతో నిర్మించినట్లు వెల్లడించారు. ఇకపై వీటి ద్వారా జాలాది, జగ్గాపురం గ్రామాల్లోని ప్రజలందరికీ వీటి సేవలు అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ఘంటా రాము, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



వినుకొండ(నూజెండ్ల): స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వినుకొండ నియోజకవర్గ పరిధిలోని 94మంది బాధితులకు రూ.62.80లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

బీసీల రాజ్యం జగనన్నకే సాధ్యం

స్పష్టం చేసిన ఏపీ వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘ నాయకులు



నరసరావుపేట: బీసీల రాజ్యం జగనన్నకే సాధ్యమని, దానికి సహాయసహకారాలు అందజేసేందుకు తామందరం సిద్ధంగా ఉన్నామని ఆంధ్రప్రదేశ్ యువతరం వెనకబడిన తరగతుల సంక్షేమ సంఘం నాయకులు స్పష్టం చేశారు. శనివారం రావిపాడు రోడ్డులోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పార్టీ తరఫున శనివారం విడుదల చేసిన అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాలలో అభ్యర్థుల జాబితాను పరిశీలిస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలు, వెనకబడిన తరగతులకు రాజ్యాధికారం సాధించే దిశగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలుపొంది మూడోసారి పోటీచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి మద్దతు పలికి మంచి మెజారిటీతో హ్యాట్రిక్ విజయం సాధించేందుకు సహకారం అందజేస్తామన్నారు. నాయకులు పానుగోటి ఆంజనేయులు, అన్నంగి ముత్యాలరావు, పల్లపు అజయ్‌కుమార్, చిండ నాగేశ్వరావు, కొలకలూరు ఆంజనేయులు, బొందిలి శ్రీనివాస్‌సింగ్, షేక్ ఖాదర్‌బాషా, రావూరు వెంకటకోటేశ్వరరావు ,షేక్ పీర్ కాసిం పాల్గొన్నారు.

ఫలితాల 'పది'లం కోసం...

- ఉత్తమ ఫలితాల సాధనకు కృషి ..
- గ్రేడ్ల వారీగా విద్యార్థులకు బోధన



పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

శావల్యాపురం: పదో తరగతి ఈనెల 18 నుంచి 27 వరకు పరీక్షలు జరుగుతున్న సంగతి తెలసిందే. ఇందుకుగాను మంచి ఫలితాలు సాధన కోసం అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమష్టిగా కసరత్తు చేస్తున్నారు. ఇందుకోసం ప్రీఫైనల్ మార్కులు ఆధారంగా విద్యార్థులను గ్రేడ్‌లుగా విభజించి ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు ద్వారా తర్ఫీదు ఇస్తున్నారు.

నరసరావుపేట డివిజన్ పరిధిలో 69 ప్రభుత్వ పాఠశాలల్లో 16 వేల 319 మంది విద్యార్థులు పదోవ తరగతి పరీక్షలు రాయటానికి రంగం సిద్ధం చేశామన్నారు. శావల్యాపురం మండలంలో ఐదు జెడ్పీ పాఠశాలలు ఉండగా 273 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కార్పొరేటు పాఠశాలలకు దీటుగా మెరుగైన ఫలితాల కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తున్నారు. శావల్యాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల్లో పరీక్ష కేంద్రంలో మండల స్థాయిలో పదోవ తరగతి పరీక్షలు రాయడానికి ఐదు జెడ్పీ ఉన్నత పాఠశాలలు ఉపాధ్యాయులు రంగం సిద్ధం చేశారు.

దస్తూరి బాగుంటేనే...



పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించటానికి దస్తూరి బాగుండాలి. ఆరోగ్య సూత్రాలు పాటించాలి ఉపాధ్యాయులు సూచనలు మేరకు ప్రణాళిక ప్రకారం చదువుకోవాలి. సబ్జెక్ట్ వారీగా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలి. ఉపాధ్యాయుల సమష్టి కృషితో ఈ విద్యా సంవత్సరం నూరుశాతం ఫలితాల సాధన కోసం చర్యలు తీసుకున్నాం

–బోడ్డపాటి విజయలక్ష్మి ,
జెడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శావల్యాపురం

ప్రత్యేక తరగతుల నిర్వహిస్తున్నాం



ఉపాధ్యాయులు సూచనలు ప్రకారం చదువుతున్నా. ఇప్పటికే పాఠశాలలో సబ్జెక్ట్‌ల వారీగా ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు ప్రారంభించారు. పదో తరగతి పరీక్షలు మంచి మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచిపేరు తెస్తా. ప్రభుత్వం అందిస్తున్న వసతులు సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధిస్తాం.

–చెవల చంద్రశేఖర్, పదో తరగతి విద్యార్థి, శావల్యాపురం

మహిళలను లక్షాధికారులను చేసిన ఘనత జగనన్నదే

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



వైఎస్సార్ చేయూత లబ్ధిదారులతో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట రూరల్: మహిళల ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వైఎస్సార్ చేయూత నాల్గవ విడత కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పథకం ద్వారా 45 సంవత్సరాలు వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఒక్కొక్కరికీ ప్రతి సంవత్సరం 18,750లు చొప్పున నాలుగు సంవత్సరాల్లో రూ.75వేలు అందజేసినట్టు తెలిపారు. మహిళలు స్వశక్తితో ఎదిగేందుకు వారికి తోడ్పాటును అందించాలనే సీఎం జగన్ వైఎస్సార్ చేయూత పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. మహిళల పేరుతో అమలు చేస్తున్న పథకాలతో మహిళలను లక్షాధికారులుగా సీఎం జగన్ చేశారని చెప్పారు. కుటుంబ పోషణకు ఒకరిపై ఆధారపడకుండా మహిళలు ముందుకు వెళ్లే పరిస్థితి నేడు రాష్ట్రంలో నెలకొందన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా రూ.20 వేల కోట్లు నాలుగు విడతల్లో మహిళలకు అందజేశారని తెలిపారు. డ్వాక్రా రుణమాఫీ ద్వారా రూ.25 వేల కోట్లు మహిళలకు లబ్ధిచేకూరిందన్నారు. వివిధ పథకాల ద్వారా రూ.2.5 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారని చెప్పారు. ప్రతి ఇంటికీ జరిగిన లబ్ధిని వివరిస్తూ సీఎం జగన్ లబ్ధిదారులకు ఉత్తరాలు కూడా రాశారని తెలిపారు. ప్రస్తుతం అమలు జరుగుతున్న పథకాలు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌ను మరోసారి గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మూరబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పదముత్తం చిట్టిబాబు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తన్నీరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇస్సప్పాలెంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం, బల్క్ మిల్క్ యూనిట్, విలేజ్ హెల్త్ క్లీనిక్‌లను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రారంభించారు. గ్రామంలో దాదాపు రూ.20 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించినట్టు తెలిపారు. ఉప్పలపాడులో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశారు.

మనోహర్ నాయుడుకు ఘన స్వాగతం

కదం తొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



మసీదులో ప్రార్థనలు నిర్వహిస్తున్న కావటి మనోహర్‌నాయుడు



బోయపాలెం పూజలు చేస్తున్న మంత్రి రజని, పార్టీ అభ్యర్థి మనోహర్‌నాయుడు

చిలకలూరిపేట: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమితులై తొలిసారి నియోజకవర్గానికి విచ్చేసిన కావటి శివనాగ మనోహర్‌నాయుడుకు ఘన స్వాగతం లభించింది. శనివారం ఆయన నియోజకవర్గ పరిధిలోని యడ్లపాడు మండలం బోయపాలెం గ్రామంలోని పార్వతీదేవి అమ్మవారి ఆలయానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనితో కలసి విచ్చేసి ఆలయంలో పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి ర్యాలీగా చిలకలూరిపేట పట్టణానికి విచ్చేశారు. పట్టణంలోని ఎన్ఆర్‌టీ సెంటర్‌లో పార్టీ శ్రేణులు ఆయనకు క్రేన్ ద్వారా గజమాలతో స్వాగతం పలికారు. తీన్మార్ డోలక్ వాయిద్యాలు, కనకతప్పట్లు మధ్య జై జగన్... జై మనోహర్‌నాయుడు నినాదాలతో హోరెత్తించారు. ఎన్ఆర్‌టీ సెంటర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తిరిగి అక్కడి నుంచి పట్టణంలో ర్యాలీగా బయలుదేరి శాంతినగర్‌లోని తండ్రి సన్నిధి చర్చికి చేరుకున్నారు. అక్కడ తండ్రి సన్నిధి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ షాలేమురాజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆశీస్సులు అందించారు. తిరిగి అక్కడి నుంచి బయలుదేరి పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో ఉన్న అమీనియా మసీదులో ప్రార్థనలకు హాజరయ్యారు. ముందుగా అడ్డరోడ్డు సెంటర్ వద్ద గజమాలతో కావటి మనోహర్‌నాయుడుకు స్వాగతం పలికారు. మనోహర్ నాయుడుకు ముస్లిం మత పెద్దలు టోపీ, చౌకర్‌తో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వివిధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐక్యంగా ఉందాం...పార్టీని గెలిపిద్దాం...

యడ్లపాడు: మండలంలోని ఐదు గ్రామాల్లో చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు సుడిగాలి పర్యటన చేశారు. మండలస్థాయి నాయకులతో కలిసి ఉన్నవ, మద్దిపాలెం , బోయపాలెం, వంకాయలపాడు, ఉప్పరపాలెం గ్రామాలను సందర్శించి ఆయా గ్రామాల్లోన్ని పార్టీ శ్రేణుల్ని కలిసి పరిచయం చేసుకున్నారు ఎప్పుడు ఏ అవసరం ఉన్నా.. తక్షణమే స్పందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఘంటా శంకర్, జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు, మద్రిపాలెం, యడ్లపాడు సొసైటీ అధ్యక్షులు ఓరుగంటి పూర్ణయ్య, బసెల శివరామకృష్ణ, నాయకులు సామినేని రాఘవయ్య, శ్రీధర్, గల్లా ప్రభాకర్, సామినేని శ్రీనివాస్, రామారావు, ఏసోబు, రాజుపాలెం చిన్నరామయ్య, ప్రత్తిపాటి వేణు, విజయ్ సారథి, పుట్టా నాగేశ్వరరావు, మేడా వెంకటేశ్వర్లు, గుంటూరు వెంకటేష్, నిమ్మగడ్డ జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు వడ్డేపలి నరసింహరాజు, శ్రీనుబాబు, రసూల్, హుస్సేన్, నాయక్, ఖాదర్ బాష, అల్లాబక్షు, పల్లపు రవి, లక్ష్మీనారాయణ, ఉదయ్ కిరణ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యడ్లపాడు: వైఎస్సార్‌సీపీ చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడు శనివారం యడ్లపాడు మండలం బోయపాలెంలోని శ్రీపార్వతీదేవి ఆలయానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనితో కలిసి వచ్చిన ఆయనకు నియోజకవర్గంలోని పలు గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ ధర్మకర్త వడ్డేపల్లి నరసింహారావు నేతృత్వంలో అమ్మవారి పూజలో ఉంచిన వస్త్రాలతో ఇరువురిని ఘనంగా సత్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులు క్రేన్‌సాయంతో భారీ గజమాలను వేసి ఘనస్వాగతం పలికారు. పార్టీ నాయకులు విడదల గోపీనాథ్‌తో పాటు పలువురు నాయకులు మనోహర్‌కు శాలువాలు కప్పి సత్కరించారు. భారీ బాణాసంచా కాలుస్తూ, పూలవర్షం కురిపిస్తూ..డీజేసౌండ్ల మధ్య ఎంతో ఉత్సాహంగా ర్యాలీ కొనసాగించారు. బోయపాలెం, వంకాయలపాడు, యడ్లపాడు, తిమ్మాపురం గ్రామాల మీదుగా చిలకలూరిపేటకు భారీ ప్రదర్శనగా తరలివెళ్లారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు చిట్టా విజయ భాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు ఘంటా శంకర్, జేసీఎస్ కన్వీనర్ రాచమంటి చింతారావు, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎం వీరారెడ్డి, మాజీ యార్డు చైర్మన్ బొల్లెద్దు చిన్నా, యడ్లపాడు సొసైటీ అధ్యక్షుడు బసెల శివరామకృష్ణ, సర్పంచ్‌వడ్డేపల్లి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ వి శ్రీనుబాబు, నాయకులు మాదం శ్రీను, కర్నాట సుబ్బారావు, వి.శ్రీనివాసనాయక్, బింజు సాంబశివరావు, గౌరు రాజేష్, దరియావలి, పార్టీ పట్టణ అధ్యక్షుడు తలహాఖాన్, గౌస్‌సందాని, పెదబాబు, నాదెండ్ల జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఎంపీటీసీ బి.శ్రీనివాసరావు, చిరుమామిళ్ల కోటిరెడ్డి, తూబాడు, సంకురాత్రిపాడు గ్రామాలకు చెందిన కోటీరెడ్డి, పందుల బుల్లెబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్లలో వైఎస్సార్‌సీపీలోకి 20 కుటుంబాలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్



పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా

ఈపూరు: మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌ల సమయంలో 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలోకి చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని, వైఎస్సార్‌సీపీ కుటుంబసభ్యులుగా అండగా ఉంటామని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి అందరూ కష్టపడి పనిచేయాలని అన్నారు.

వైఎస్సార్ సీపీలోకి చేరికలు

వినుకొండ(నూజెండ్ల): నూజెండ్ల మండలం చెరుకొమ్మువారిపాలెం గ్రామం నుంచి 10 కుటుంబాలు టీడీపీని వీడి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే బొల్లా పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఉన్న వారికి ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా అభివృద్ధి చూసి, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో నియోజకవర్గంలోని పలు గ్రామాలల్లో సైతం తమ పార్టీలో వందలమంది టిడిపి కార్యకర్తలు చేరడం శుభ పరిణామమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ప్రజలను ఆకర్షిస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి మరలా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన కార్యకర్తలకు తమ కుటుంబ సభ్యులుగా భావించి అన్నీ విధాల ప్రాధాన్యతనిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలకోడ్ పకడ్బందీగా అమలు ఉండాలి

అధికారులు, సిబ్బందికి సూచించిన ఏఇఆర్వో, మున్సిపల్ కమిషనర్



అతిథి గృహంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

నరసరావుపేట: పురపాలకసంఘ పరిధిలో ఎన్నికలకోడ్ పకడ్బందీగా అమలుచేయాలని అసిస్టెంట్ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ అతిథి గృహంలో అమలులోకి వచ్చిన ఎన్నికల కోడు అమలుపై అధికారులు, డిపార్టుమెంట్ హెడ్‌లు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందన్నారు. దీనికి అనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధ్యతలు, చేయవలసిన పనులను గురించి అందరికీ సూచించారు. మున్సిపల్ ఇంజనీర్ కనకారావు, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ ఓ. శ్రీనివాస్‌రావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నరసింహారావు, మున్సిపల్ మేనేజర్, శానిటేషన్ ఇనస్పెక్టర్ రామకోటయ్య పాల్గొన్నారు.

వైభవంగా విఘ్నేశ్వరస్వామి తిరునాళ్ల

నరసరావుపేట వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ అభ్యర్థి అనిల్ కుమార్ సందర్శన



విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేస్తున్న కె అనిల్ కుమార్‌యాదవ్ పార్టీ శ్రేణులు

యడ్లపాడు: మండలంలోని కారుచోల–గుత్తా వారిపాలెం నడుమ వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి 34వ తిరుణాల మహోత్సవం ఘనంగా జరిగింది. ఇరు గ్రామాల ప్రజలే కాకుండా సమీప ప్రాంతాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో విచ్చేశారు. ఆలయం వద్ద పొంగళ్ళు పొంగించి.. ప్రత్యేక పూజలు చేశారు. తిరుణాల సందర్భంగా మూడు గ్రామాలకు చెందిన ప్రజలు 5 విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. నరసరావుపేట పార్లమెంటరీ పోటీ అభ్యర్థి కె.అనిల్ కుమార్ యాదవ్ కారుచోల తిరునాలకు హాజరయ్యారు. పార్టీ శ్రేణులతో కలిసి వినాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదవ రాజుల విద్యుత్ ప్రభవద్దకు చేరుకుని ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతను పెంపొందిస్తాయని చెప్పారు. మళ్లీ జగనన్నను సీఎంను చేసి రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని కోరారు.

కార్యక్రమంలో పార్టీ నాయకులు రాచమంటి చింతారావు, ఏఎంసి వైస్ చైర్మన్ వీరారెడ్డి, నాయకులు నారపరెడ్డి సర్పంచ్ నారాయణమ్మ వైయస్ కరిముల్లా పాల్గొన్నారు.

డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ

ఈపూరు : మండల పరిషత్ నిధుల ద్వారా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. సుమారు రూ.6లక్షల నిధులతో డైనింగ్ హాల్ నిర్మాణం చేపడుతున్నట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎంపీడీవో రంగనాయకులు, శాకమూరి బుచ్చయ్య, జడ్పీటీసీ తుర్లపాడు చౌడయ్య సహకారంతో డైనింగ్ హాల్ నిర్మాణం చేపడుతున్నామని ఆయన తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

నరసరావుపేట: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సహకారంతో గుంటూరురోడ్డు ఐదోవార్డు సచివాలయం ప్రక్కన నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతిగృహంలో శనివారం ప్రముఖ హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ సేవా సంస్థ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది నిరాశ్రయులందరికీ మధుమేహం, రక్తపోటు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేసినారు. ముఖ్య అతిథులుగా హాజరైన మెప్మా సిటీ మిషన్ కోఆర్డినేటర్ ఉమర్, కంపాషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ బెంజమిన్ చేతులమీదుగా వాటర్ ప్యూరిఫైయర్ ప్రారంభించారు. మెప్మా, కంపాషన్ సిబ్బంది పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొని బోల్తాపడ్డ లారీ

ఒక్కరు మృతి



బోల్తా కొట్టిన సిమెంట్ ట్యాంకర్

రొంపిచర్ల : వేగంగా వెళుతున్న సిమెంట్ ట్యాంకర్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడిన సంఘటన మండలంలోని శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎక్స్‌ప్రెస్‌వేపై విప్పర్ల గ్రామ సమీపంలో శనివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ట్యాకంర్ క్రింద పడి ఒక వ్యక్తి మృతి చెందారు. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒంగోలు నుండి హైదరాబాద్ వెళుతున్న ట్యాంకర్ విప్పర్ల గ్రామం దాటుతుండగా అదుపు తప్పి రోడ్డు పైగల డివైడర్‌ను ఢీకొని బోల్తాకొట్టింది. అదే సమయంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఉయ్యాల అద్దెయ్య(41) వరఫ్ అమోషు అనే పాస్టర్ పై లారీ పడటం వలన తీవ్ర గాయాలు పాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు అద్దెయ్య స్వగ్రామం గోగులపాడు గ్రామం. పాస్టర్ గా పనిచేస్తూ విప్పర్ల గ్రామంలో చర్చి నిర్మాణం నిమిత్తం స్థలం కొనుగోలు చేసి అక్కడే కుటుంబముతో సహా నివాసముంటున్నారు. ఈ క్రమంలో గ్రామంలో గల హైవే రోడ్డు పై నడుచుకుంటూ వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సంఘటన జరిగిన వెంటనే ట్యాంకర్ డ్రైవర్ పరారు అయ్యారు. అనంతరం క్రేన్ సహాయంతో సిమెంట్ ట్యాంకర్‌ను పక్కకు తీసి దాని క్రింద ఉన్న అద్దెయ్య మృతదేహాన్ని బయటకు తీశారు. కాగా మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తము నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.పి. రవీంద్ర తెలిపారు. కాగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అద్దెయ్య కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు, కుటుంబ సభ్యులు గంట పాటు శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి ఎక్స్‌ప్రెస్‌వేపై సంఘటనా స్థలంలో దర్నా నిర్వహించారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రొంపిచర్ల ఎస్ఐ ఆందోళన కారులతో చర్చించి ధర్నాను విరమింపచేశారు. వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

అమరజీవికి ఘన నివాళి



వెల్లటూరులో జరిగిన జయంతిలో ఆర్యవైశ్య ప్రముఖులు నివాళి

వినుకొండ(నూజెండ్ల): వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక నరసరావుపేట రోడ్డులోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నాదెండ్ల: అమరజీవి పొట్టిశ్రీరాములు 174వ జయంతిని పురస్కరించుకుని ఘన నివాళులు అర్పించారు. గణపవరం గ్రామంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం మహాలక్ష్మమ్మ చెట్టు సెంటర్‌లోని అమరజీవి పొట్టిశ్రీరాములు, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు అయిత శ్రీనివాసరావు, టి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరు గ్రామంలో వాసవీక్లబ్, వాసవీ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. వాసవీ కల్యాణ మండపంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్ల : స్థానిక బ్యాంక్ సెంటర్లో మండల ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయం బయట ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి మండల ఆర్యవైశ్యసంఘం నాయకులు, గ్రామపెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, వాసవీ సేవాదళ్ మండల కన్వీనర్ పసుమర్తి ఆదినారాయణ, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు సరికొండ తిమ్మరాజు, గ్రామ పెద్దలు పడాల వీరారెడ్డి, చక్రవరం బలరామరాజు, ఆర్యవైశ్యసంఘం మండల నాయకులు గొడవర్తి శ్రీనివాసరావు, గూండా పిచ్చయ్య, కాకుమాను ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గొరిజవోలులో అభివృద్ధి పనులు ప్రారంభం

నాదెండ్ల: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు చెప్పారు. నాదెండ్ల మండలం, గొరిజవోలు గ్రామంలో శనివారం గ్రామంలో రూ.1.30 కోట్ల వ్యయంతో నిర్మించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామ సచివాలయం రూ.40 లక్షలు, వైఎస్సార్ హెల్త్ క్లినిక్ రూ.18.5 లక్షలు, రైతు భరోసా కేంద్రం రూ.21.5 లక్షలు, మూడు భవనాల ప్రహరీగోడ నిమిత్తం రూ.20 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.10 లక్షలతో గ్రౌండ్‌లెవలింగ్, రూ.20 లక్షల వ్యయంతో మూడు భవనాలకు గ్రానైట్ పనులు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మస్తాన్‌వలి, ఎంపీటీసీ గేరా సుహాసిని, నాదెండ్ల సొసైటీ చైర్మన్ కురుకుంట్ల వెంకటరెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఈవూరి అంజిరెడ్డి, నాయకులు చల్లా పుల్లారెడ్డి, భవనం రఘురామిరెడ్డి, పసల సాంబయ్య, ఈవూరి రాజశేఖరరెడ్డి, గొర్రెపాటి ప్రకాశం, వై సూరారెడ్డి, ఆర్ నాగిరెడ్డి, నారసాని శంకరరెడ్డి, ఆర్ ఏసు, దావల మస్తాన్, భాగ్యరాజు, కాంతారావు, పంచాయతీ కార్యదర్శి అహమ్మద్, వీఆర్వో అశోక్ ఉన్నారు.